విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 01 జూలై 2024 8 పేజీలు

నేడు పింఛన్ పండుగ

- ఒకేసారి రూ.7వేలు పంపిణీ
- వచ్చే నెల నుంచి రూ.4వేలు
- జిల్లా వ్యాప్తంగా పింఛన్ అందుకోనున్న 2,91,584మంది
- ఒక్క ప్రకాశం జిల్లాకు రూ.199.77 కోట్లు
- నేడు జిల్లా మొత్తం ఇంటివద్ద ఇవ్వనున్న అధికార యంత్రాంగం
- జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఎన్టీఆర్ భరోసా పింఛన్ నేడు జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పంపిణీ చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. లబ్ధిదారుల ఇంటివద్దకు వెళ్లి పింఛన్‌లు పంపిణీ చేసే కార్యక్రమానికి నేడు నియోజకవర్గాల్లోని

అన్ని గ్రామాల్లో ఒకేసారి ఏడు వేల రూపాయలు పింఛన్ ఇచ్చేందుకు అటు అధికార యంత్రాంగంతో పాటు ఇటు ఎమ్మెల్యేలు కూడా కార్యక్రమంలో పాల్గొని పండుగ వాతావరణంలో పింఛన్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సీఎం ప్రవేశపెట్టారు. గతంలో మూడు వేలు ఉన్న పింఛన్‌ను తాము అధికారంలోకి వస్తే నాలుగువేలు చేస్తామని, అదే విధంగా ఏప్రిల్, మే, జూన్ నెలలు కలిపి మొత్తం రూ.7వేలుగా జులై 1వ తేది ఇంటి వద్దకే వెళ్లి నగదు పంపిణీ చేస్తామని ప్రకటించారు. అదే విధంగా రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి తిరుగులేని మెజార్టీతో అధికారాన్ని చేజిక్కించుకుంది. మూడు పార్టీలు కలిపి 175 నియోజకవర్గాలకు గాను 164 నియోజకవర్గాల్లో విజయం సాధించారు. ఈ సందర్భంలో కూటమి విడుదల చేసిన మ్యానిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. దీనిలో ప్రధానమైన స్కీం పింఛన్. జిల్లా వ్యాప్తంగా 2,91,584 మంది జిల్లాలో పింఛన్ అందుకోనున్నారు. వీరికి 199.77 కోట్లు ఖర్చు కానుంది. వీటిని జులై 1వ తేది జిల్లా వ్యాప్తంగా అధికారులే ఇంటివద్దకు వెళ్లి పింఛన్‌ను అందజేయనున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టారు. సచివాలయ సిబ్బందితో పాటు మిగిలిన ఉద్యోగులను కూడా వాడుకొని పింఛన్ పంపిణీలో నిర్లక్ష్యం జరగకుండా ప్రతి ఒక్కరికి నాలుగు వేల రూపాయలు పంపిణీ చేసేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఉదాహరణకు ఒంగోలు ఒక్క నియోజకవర్గంలోనే 32,684 మంది పింఛన్ అందుకోనున్నారు. అదే విధంగా సంతనూతలపాడు

మిగతా 2లో ...

మీ భవిష్యత్తుకు బాబు ష్యూరిటీ

మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : తెలుగుదేశం పార్టీ మండలస్థాయి కార్యకర్తల సమావేశం ఆదివారం స్థానిక టంగుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. తెలుగుదేశంపార్టీ టంగుటూరు మండలం అధ్యక్షులు కామని విజయకుమార్ అధ్యక్షత వహించారు. కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి స్వామి మాట్లాడుతూ మంత్రిగా భాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కార్యకర్తలను కలవలేక పోతున్నాను అని అన్నారు. ప్రతి కార్యకర్తను కలవడం కోసమే మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేశామని గత ఐదు రోజులుగా ప్రతి మండలంలోని కార్యకర్తలను కలుస్తున్నానని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో మూడుసార్లు ఎస్సీ ఎమ్మెల్యేగా గెలవడం, మూడోసారి అఖండ మెజారిటీతో గెలవడం అరుదైన విషయమని అన్నారు. ఈ అఖండ విజయానికి

మిగతా 2లో ...

ప్రమాదభరితగా జాతీయ రహదారిపై గాడులు 3లో..

ఉండమంటరా...వద్దంటారా?

- నేడు బాపట్లలో పార్టీ క్యాడర్‌తో మాజీ ఎమ్మెల్యే కోన సమావేశం
- అభిప్రాయం సేకరణ
- సమావేశానికి నేతలు వస్తారా మానుకుంటారా అనేది ప్రశ్నార్థకం

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికల్లో ఓటమి తరువాత వైసీపీ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తొలిసారి పార్టీ క్యాడర్‌తో సమావేశం కానున్నారు. బాపట్ల పట్టణంలోని రథంబజార్ కోన చాంబర్స్‌లో సోమవారం సాయంత్రం మూడు గంటలకు హాజరుకావాలంటూ పార్టీ నేతలకు పార్టీలో ఉన్న ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు క్యాడర్‌కు సందేశాలు పంపారు. ఎన్నికల ఓటమి అనంతరం తమ నాయకుడు కోన రఘుపతి ఏం మాట్లాడుతారో అని పార్టీ క్యాడర్ చర్చించుకుంటున్నారు. పార్టీలో ఉండి పార్టీని నడుపుతారా లేదా విశ్రాంతి తీసుకొంటారా అనే చర్చ జరుగుతుంది. ఇప్పటికే పలు సందర్భంగా కోన రఘుపతి ఇదే నా ఆఖరి ఎన్నికలు ఇంకా నేను ప్రత్యక్ష రాజకీయాల్లో ఉండను అని ప్రకటించటం జరిగింది. ఈ నేపధ్యంలో కోన ఏ స్టెప్ తీసుకోబోతున్నారో అని పార్టీ శ్రేణులు అంతర్మథనం చెందుతున్నారు. కోన రాజకీయాల నుంచి తప్పుకుంటే వైసీపీ బాపట్ల ఇంచార్జ్ ఎవరికి కేటాయిస్తారనే చర్చ మరో వైపు జరుగుతుంది. మాజీమంత్రి గాదె వెంకటరెడ్డి తనయుడు గాదె మధుసూదన్‌రెడ్డికి బాపట్ల పగ్గాలు ఇస్తారా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆయనకు ఇస్తే ఇప్పటి వరకు కోనాతో ఉన్న క్యాడర్ సహకరిస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంది. కోనా రాజకీయాలకు స్వస్తి పలికితే వైసీపీలో ఉన్న నేతలు టీడీపీ పంచన చేరేలా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం

మిగతా 2లో ...

సుచరిత కుటుంబాన్ని ఆదుకోవాలి

- ప్రముఖ హైకోర్టు న్యాయవాది కోటేశ్వరరావు
- ఈపురుపాలెంలో నిరసన ర్యాలీ, బహిరంగ సభ
- రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్
- గంజాయి మాదక ద్రవ్యాలు నిషేధించాలి
- సీపీఐ నాయకులు మేడా, బత్తుల

విశాలాంధ్ర - చీరాల రూరల్ : బహిర్భూమికి వెళ్లి అత్యాచారం, హత్యకు గురి అయి అసువులు బాసిన పి.సుచరిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రముఖ హైకోర్టు న్యాయవాది వై.కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం లోని ఈపురుపాలెం పంచాయితీ సీతారామపేట నివాసి సుచరిత మరణం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సుచరితపై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తూ ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి పార్కు వరకు నిరసన ర్యాలీ చేసి పార్కు ఆవరణలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మేడా వెంకట్రావు, బత్తుల శామ్యూల్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాలను నిషేధించాలని అన్నారు. సుచరిత కుటుంబాన్ని ఆదుకోవాలని, నివేశన స్థలం మంజూరు చేసి వర్క్ షెడ్‌తో పాటుగా ఇంటిని నిర్మించి ఇవ్వాలన్నారు. న్యాయవాది వై కోటేశ్వర రావు మాట్లాడుతూ సభ్యసమాజం తలదించుకునేలా మత్తుపదార్థాలు సేవించిన దుండగుల చేతిలో ఒక యువతి అత్యాచారం చేయబడి, హత్యకు గురికావడం దారుణమన్నారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించడం, నిందితులను అరెస్టు చేయడం అభినందనీయం అయినప్పటికీ నిందితులకు శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. న్యాయవాదుల బృందం ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశిస్తే తనతో పాటు మరొక నలుగురు న్యాయవాదులు ఈ కేసులో వాదిస్తామన్నారు. 50 లక్షల రూపాయల పరిహారాన్ని ఆ కుటుంబానికి అందించి, మగ్గం నేసుకునేలా వర్క్ షెడ్ అనుబంధంగా ఇంటిని నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకురాతి పద్మిని, చుండూరు వాసు, పూటుకూరి వెంకటేశ్వర్లు, దామర్ల శ్రీకృష్ణ, శీలం రవికుమార్, శీలం వెంకటేశ్వర్లు, బక్కా జయరామిరెడ్డి, అచ్చుతని బాబూరావు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆయాలకు పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుచ్చిబాబు

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వ పాఠశాలలో ఆయాలుగా పనిచేసే వారికి పెండింగ్ వేతనాలను వెంటనే మంజూరు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుచ్చిబాబు అన్నారు. ఆదివారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్లో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇచ్చి అప్కస్‌లో చేర్చి పిఎఫ్ రికవరీ చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు న్యాయం చేయాలని కోరారు. జీవో 108 ప్రకారం ఆయాలకు వేతనాలు పెంచి ప్రస్తుత నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసీన్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి జీపి రామారావు, గుజ్జుల బాలిరెడ్డి, ఖాసిం వలి, పవన్ కళ్యాణ్, పుట్ట సుబ్బారావు, సునీత పాల్గొన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేముల గ్రామానికి చెందిన వినుకొండ నాగరాజు(50) ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వినుకొండ నాగరాజు గ్రామ సమీపంలో గల చెరువు లో గల బావి వద్ద గాలం వేసి చేపలు పట్టేందుకు ఆదివారం మధ్యాహ్నం వెళ్లాడు. చేపల కోసం గాలం వేసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. దీంతో గ్రామస్తులు ఇంజన్ ద్వారా నీటిని బయటకు తోడి మృతదేహాన్ని బయటకు తీశారు. భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తె లు కలరు. కుటుంబ యజమాని చనిపోవడంతో మాకు దిక్కు ఎవరయ్యా అంటూ బోరున విలిపిస్తున్నారు.

పెన్షన్ల పంపిణీలో జనసైనికులు పాల్గొనాలి

విశాలాంధ్ర-టంగుటూరు : సోమవారం ఒకటో తేదీ రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ జరుగుతుందని టంగుటూరు మండలంలోని పలు గ్రామాలలోని జనసేన కార్యకర్తలు వీర మహిళలు సచివాలయ సిబ్బందితో పాటు పెన్షన్ల పంపిణీలో వారికి తోడుగా ఉండాలని జనసేన టంగుటూరు మండల అధ్యక్షులు కందుకూరు రాంబాబు పిలుపునిచ్చారు.

ఉండమంటరా...వద్దంటారా?

(మొదటిపేజీ తరువాయి)

చేసుకున్నారనేది బహిరంగ రహస్యం. అయితే టీడీపీలోకి చేరుకలు ఉండవు ఎవరిని తీసుకునేది లేదని ఎమ్మెల్యే వేగేశన నిశ్చయించుకున్న నేపథ్యంలో తమ రాజకీయ భవిష్యత్తు ఏంటనేది కొంతమందికి ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే రాష్ట్రంలో తమకు పరిచయం ఉన్న పలువురు టీడీపీ ఎమ్మెల్యేలను బాపట్ల వైసీపీ ప్రముఖ నేతలు కలిసి శుభాకాంక్షలు సైతం చెప్పేయటం గమనార్హం. ఈ నేపథ్యంలో నేడు బాపట్లలో జరగనున్న వైసీపీ నేతల సమావేశంలో కోన ఏం మాట్లాడుతారో ఏం స్టెప్ తీసుకుంటారో అనేది పార్టీ క్యాడర్ లెక్కలేసుకుంటున్నారు. రాజకీయాలకు వీడ్కోలు నిర్ణయం మార్చుకుని ఇంచార్జీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పట్టణంలోని 16వ బ్లాక్, భగత్సింగ్ కాలనీలో ఏపిఎస్ఎన్.ఎస్ మహిళా స్వచ్ఛంధ సేవా అధ్యక్షులు కవలకుంట్ల ఝాన్సీకి ఆదివారం సాయంత్రం భగత్ సింగ్ కాలనీలో మార్కాపురం పట్టణానికి చెందిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మార్కాపురం కన్వీనర్ గుంటక వనజాక్షి ఆధ్వర్యంలో 16వ బ్లాక్ కౌన్సిలర్ దారివేముల హర్షితలు రెండు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. గుంటక వనజాక్షి మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా కుట్టుమిషన్లను అందిస్తున్నట్లు తెలిపారు. 16వ బ్లాక్ కౌన్సిలర్ దారివేముల హర్షిత మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. మహిళలు ఆర్థికంగా చేయూతను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ ఆధ్యాయులు

సూరె వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుంటక చెన్నారెడ్డి, నూకాని సుజాత, పి.స్వప్న, ఎన్.లీలావతి, ఒ.భాగ్యలక్ష్మి, కె.మల్లీశ్వరి, కె.భాగ్యలక్ష్మి, సిహెచ్ కృష్ణవేణి, వై శ్యామల, వై నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ పండుగ

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గంలో 34,331 మంది, యర్రగొండపాలెం నియోజకవర్గంలో 36,681, మార్కాపురం నియోజకవర్గంలో 31,894 మంది, కొండెపిలో 43429 మంది, కనిగిరి నియోజక వర్గంలో 38,628, గిద్దలూరు నియోజకవర్గంలో 39,901 మంది, దర్శి నియోజకవర్గంలో 33,986 మంది నేడు పింఛన్ అందుకోనున్నారు. వీరందరికీ సంబంధించి 199.77 కోట్ల రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తరువాత మొట్టమొదట ప్రజా పంపిణీ కార్యక్రమంలో భాగంగా పింఛన్ దారులకు నేడు నగదు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదును పంపిణీ చేసి లబ్ధిదారులతో ముఖా ముఖిగా మాట్లాడాలని అటు పార్టీ నుంచి కూడా ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అన్ని నియోజకవర్గాల్లో దాదాపు ఎమ్మెల్యేలందరూ ఎక్కువ గ్రామాల్లో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. గతంలో 200 ఉన్న పింఛన్‌ను తెలుగుదేశం ప్రభుత్వం వెయ్యి రూపాయలకు పెంచింది. అదే విధంగా వెయ్యి రూపాయలు ఉన్న పింఛన్‌ను టీడీపీ హయాంలో 2వేలు చేశారు. 2014లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 2వేలు ఉన్న పింఛన్‌ను ఏడాదికి 250 పెంచుతూ 2024 సంవత్సరానికి మూడు వేలు చేశారు. దీనిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక్కసారి వెయ్యి రూపాయలు పెంచి ప్రతినెల 4 వేల రూపాయలు ఇవ్వడంతో పాటు మార్చి, ఏప్రిల్, మే మూడు నెలలకు ఒక్కొక్కరికి వెయ్యి చొప్పున మూడు వేలు కలిపి మొత్తం జూలై 1వ తేదీన ఇవ్వనున్న పింఛన్‌ను ఏడు వేల రూపాయలు నాయుడు ఇస్తామని ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దానిలో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టేటప్పుడు మొట్టమొదటి సంతకాల ప్రాధాన్యతలో మెగా డిఎస్సీ తరువాత రెండవ సంతకాన్ని పింఛన్ పెంపుదల ఫైల్‌పై పెట్టారు. ఎన్నికల్లో చెప్పినట్టుగానే జులై 1వ తేదీన నాలుగువేలతో పాటు మరో మూడు వేలు కలిపి ఏడు వేలను పింఛన్‌ను నేడు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. గతంలో ప్రతినెల ఒకటవ తేదీన వలంటీర్లు ఇంటివద్దకు వెళ్లి పంపిణీ చేశారు. అయితే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది వలంటీర్లు వివిధ కారణాలతో రాజీనామాలు చేశారు. వారి స్థానంలో కొత్తగా ఎవరిని తీసుకోలేదు. దీంతో ఉన్న వలంటీర్లతో పాటు సచివాలయ సిబ్బంది గ్రామాల్లో ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్ల సహకారం తీసుకొని జులై 1వ తేదీన అధికారులు ఇంటివద్దకు వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లా యంత్రాంగం కూడా 1వ తేదీ పెండింగ్ లేకుండా జిల్లాలోని 2 లక్షల 91 వేల మందికి పింఛన్ పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కూడా పాల్గొననున్నారు. పండుగ వాతావరణంలో పంపిణీ చేసేందుకు అధికారులు, సమన్వయంతో ముందుకెళ్తున్నారు.

మీ భవిష్యత్తుకు బాబు ష్యూరిటీ

(మొదటిపేజీ తరువాయి)

కారణం దామచర్ల కుటుంబానికి కొండెపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకే దక్కుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్త తమ సొంత పనిగా భావించి పక్క గ్రామాలతో పోటీపడి మరి మెజారిటీ కోసం కష్టపడిన పనిచేసిన ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమపై నమ్మకంతో మంత్రిగా అవకాశం ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రిగా మొదటి ఐదు సంతకాలు లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు, అలాగే నెల తిరగకముందే ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. ఎన్నికల హామీలు అమలులో భాగంగా ఏప్రిల్ నెల నుండి పెంచిన పింఛన్ తో పాటు జూలై నెల పింఛన్ 7000 రూపాయలు లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మొట్టమొదటిగా పింఛన్ నందమూరి తారక రామారావు 30 రూపాయలు ఇస్తే చంద్రబాబు నాయుడు 70 రూపాయలు చేశారని అన్నారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ బీసీ మహిళలకు పెన్షన్లు అతి త్వరలోనే అందజేస్తామని అయితే దానికోసం ముందుగా కొత్త రేషన్ కార్డులు కూడా అందజేస్తామని తెలిపారు. కొండెపి నియోజకవర్గంలో హౌసింగ్ ద్వారా ఇళ్ల నిర్మాణానికి

సంబంధించిన బిల్లులు పెండింగ్లో ఉన్న విషయం తమ దృష్టికి వచ్చిందని వారందరికీ అతి త్వరలోనే బిల్లులు చెల్లిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్క లోన్ కూడా ఇవ్వలేదని అన్నారు. రాబోయే ఐదేళ్లలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎస్సీల కోసం పెద్ద మొత్తంలో లోన్లు మరియు ఎస్సీల అభ్యున్నతికి ఉపయోగపడే పథకాలను కార్యరూపం దాల్చి ప్రతి ఒక్క ఎస్సీ కుటుంబానికి మేలు చేసే దిశగా ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు టంగుటూరి సర్పంచ్ మద్దిరాల మమత, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బ్రహ్మానందం, రామా గోపి కస్తూర్తి భాస్కర్ జక్కుల శ్రీను మరియు టంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టంగుటూరు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి
- మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు

టంగుటూరు మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని కోరారు. ముఖ్యంగా మండలంలోని కొన్ని రోడ్లు గుంతల మయంగా ఉన్నాయి. అంతేకాకుండా గత ఐదు సంవత్సరాలుగా కొండెపి రోడ్డు అతి దారుణంగా ఉందని రోడ్ల నిర్మాణం మరమ్మత్తులను త్వరగా చెప్పిన చేపట్టాలని మంత్రికి విన్నవించారు. 2019 ఎన్నికలలో రాష్ట్రమంతా వైసీపీ ప్రభంజనం వీచినా టంగుటూరులో 2000 మెజారిటీ అందించామని అలాగే ఈ ఎన్నికలలో కూడా 5200 మెజారిటీ అందించి మీపై టంగుటూరు ప్రజలు పై ప్రేమదరాభిమానాలు చూపించాలని కోరారు.

అఖండ విజయానికి కష్టపడిన ప్రతి ఒక్కరికి అభినందనలు
- మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్

కొండెపి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడంలో టంగుటూరు మండలంలోని టీడీపీ కార్యకర్తల కృషి మరువలేనిదని అన్నారు. కొండెపి నియోజకవర్గానికి దామచర్ల కుటుంబానికి విడదీయ రాని బంధం అని అలాగే రాబోయే రోజులలో దామచర్ల సత్యకు మీ ద్వారా నామినేటెడ్ పదవికి సిఫార్సు చేయాలని మంత్రిని చంద్రశేఖర్ కోరారు. రాబోయే ఐదు సంవత్సరాలు ఫలితాన్ని అనుభవించడమే కాక గ్రామస్థాయిలోని ప్రతి నాయకుడు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో చెత్తను తొలగించిన కార్మికులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పర్యవేక్షణలో ఆదివారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు. వైద్యశాలలో పాత భవనంలో జరుగుతున్న మరమ్మత్తుల ద్వారా వచ్చిన మట్టి, చెత్తను మున్సిపల్ కార్మికులచే తొలగించడం జరిగింది.పాత భవనంలో జరుగుతున్న మరమ్మతుల పనులు నాణ్యత లోపం లేకుండా చేయాలని కాంట్రాక్టు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానంలో ఆదివారం నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేటీఆర్ విద్యాసంస్థల అధినేత కుందూరు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగినది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగబోయే నిత్య పూజ దీపలంకరణను, దేవస్థానం కార్యకలాపాల గురించి చర్చించారు. శింగరాజు మాలకొండేశ్వర రావు, మాకినేని సాయిరాం,ఉప్పాల సుబ్బారావు, మారెళ్ల ఉమాకాంత్,పులి శ్రీనివాసరెడ్డి, సున్నా కృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్సీపి కార్యకర్తలకు అండగా ఉంటాం

వైసీపీ నాయకులు అన్నా, జంకె, ఉడుముల

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం నియోజకవర్గంలో వైఎస్సార్సీపి కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని వారికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైఎస్సార్సీపి ఇన్చార్జి అన్నా రాంబాబు, జిల్లా వైఎస్సార్సీపి అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన వైఎస్సార్సీపి ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ఓటమిపై అనేక అనుమానాలు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి నియోజకవర్గంలో వైఎస్సార్సీపి అభివృద్ధికి కలసికట్టుగా కృషిచేస్తామని అన్నారు. ఓటమిపై మనసులో తీరని వేదన ఉన్నప్పటికీ దాని నుంచి బయటపడి పార్టీ అభివృద్ధి కార్యకర్తలకు అందు బాటులో ఉండాలని అన్నారు. ఓటమిపై మనసులో తీరని వేదన ఉన్నప్పటికీ దాని నుంచి బయటపడి పార్టీ అభివృద్ధి కార్యకర్తలకు అందు బాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ షంషేర్ అలీబేగ్, జడ్పీటీసి నారు బాపనెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేర్ ఇస్మాయిల్, వైస్ చైర్మన్ 2 అంజుమ్మ శ్రీనివాసులు, ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడియన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మాజీ జడ్పీటిసి రంగారెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, నారు నాగిరెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ షెక్షావలి, ఉస్మాన్, పాదిలికి చెందిన కెవి. రమణారెడ్డి, లయోలా చెంచిరెడ్డి కొనకనమిట్ల వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కంకణాల రమేష్, గోనుగుంట్ల శ్రీనివాసులు, ఏలూరు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు నక్కా వెంకటకృష్ణ

ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని ఉయ్యాలవాడ పంచాయతీ పరిధిలో గల అంకనాంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న నక్కా వెంకటకృష్ణ పదవీ విరమణ కార్యక్రమం పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు అశోక్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల మాట్లాడుతూ నక్కా వెంకట కృష్ణ గత 41 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో పని చేస్తూ ఆయన పని చేసిన గ్రామాల్లో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. వెంకటకృష్ణ తండ్రి ఉపాధ్యాయురాలుగా పని చేశారని, ఆయన అన్నదమ్ములు 5 మంది ఉపాధ్యాయులుగా పనిచేయడం మరో విశేషం అన్నారు. ఆయన కుటుంబం తమకు ఎప్పటినుంచో పరిచయం ఉందని ఆయన తెలిపారు. ఆత్మీయ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి కొమరోలు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నంద్యాల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. అనంతరం సన్మాన గ్రహీత నక్కా వెంకటకృష్ణ దంపతులను ఉపాధ్యాయులు, బంధు- మిత్రులు, రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, పూర్వ విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని వీరి ఉద్యోగ బాధ్యతను ప్రశంసించి ఘనంగా సన్మానం చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమానికి నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, జడ్పీటిసి బుడతా మధుసూదన్ రావు, బెస్తవారిపేట మాజీ ఎంపీపీ, కాటమరాజు దేవస్థాన అధ్యక్షులు వెంకటరాజు, స్థానిక వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ అధ్యక్షులు ఓ వెంకట యాదవ్, మండల విద్యాధికారులు జింకా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ భూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, కొమరోలు మండలం టిడిపి నాయ కులు ముత్తుముల సంజీవరెడ్డి, బిజ్జం తిరుమల రెడ్డి, వీరం రెడ్డి కృష్ణమోహన్ రెడ్డి, పంకు రాజామోహన్, యావా స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మొగ్రి.పిచ్చయ్య, ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం బాల గురవయ్య, జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు గురు ప్రసాద్, యాదవ ఎంప్లా యిస్ అధ్యక్షులు రవికాంత్, చక్రపాణి యాదవ్ తదితరులు పాల్గొని నక్కా వెంకట కృష్ణ గురించి ఉపన్యసించి ఘనంగా సన్మానించారు.

'సేవా స్థంబ్' జిల్లా కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-ఒంగోలు : 'సేవా స్థంబ్' జాతీయ సంస్థ జిల్లా కార్యవర్గం ఎన్నిక ఆదివారం అంబేద్కర్ భవన్‌లో జరిగింది. ఈ సర్వ సభ్య సమావేశంలో నూతన జిల్లా కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన సేవా సంస్థ అధ్యక్షుడు సిహెచ్ సుధీర్ బాబు మాట్లాడుతూ ఈ చారిత్రక జాతీయ సంస్థను 1969లో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య న్యూఢిల్లీలో రిజిస్టర్ చేసి, ఏర్పాటు చేశారన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఈ జాతీయ ఆర్గనైజేషన్‌లో దేశ వ్యాప్తంగా లక్షల మంది సభ్యులున్నారని తెలిపారు. 'సేవా స్థంబ్' అనగా...ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ షెడ్యూల్ క్యాస్ట్/ట్రైబ్స్,బ్యాక్ వర్డ్ అండ్ మైనారిటీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అని వివరించారు.

నూతనంగా ఎన్నికైన సేవా స్థంబ్ జిల్లా కమిటీ ఇది

ప్రెసిడెంట్‌గా సిహెచ్ సుధీర్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.రాఘవయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ మొగిలి దేవ ప్రసాద్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్‌గా ఐనంపూడి నరసింహం, జనరల్ సెక్రటరీగా కె.బాలాజీ రావు, పిఆర్‌ఓగా ఎం.కోటేశ్వరరావు, ట్రెజరర్‌గా ఎల్.రఘు, వైస్ ప్రెసిడెంట్స్‌గా ఎన్.శ్రీనివాసరావు, పి.బ్రహ్మానందం, ఎల్.ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీస్: వై.సుబ్రహ్మణ్యం, కె.శిరోమణి,కె.రాజేశ్వరి,డి.ఉషారాణి. గౌరవ సలహాదారులుగా ఎంఎస్ఎస్ అశోక్ బాబు అడిషనల్ ఎస్పీ, డాక్టర్ సిహెచ్ సుధాకర్ బాబు, రిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ బక్కమంతుల వినయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు, బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం, పర్రె వెంకట్రావు, బిటిఏ రాష్ట్ర కార్యదర్శిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ నిర్మాణాత్మకంగా జిల్లాలో ఉన్న అన్ని శాఖల్లో పనిచేస్తున్న బహుజన ఉద్యోగులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

పండగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-పామూరు : పండుగ వాతావరణంలో జరుగు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొనాలని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం మండల టిడిపి కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నాయకుల సమావేశం జరిగింది. పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట తప్పకుండా జులై ఒకటవ తేదీన అవ్వ తాతలకు 7000 రూపాయల పెన్షన్ ఇవ్వడం ఆనందదాయకమన్నారు. ఆగస్టు 1వ తేదీ నుండి ప్రతినెల ఒకటవ తేదీన 4000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుంది. కార్యక్రమం లో టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, యారవ శ్రీనివాసులు, పాలపర్తి వెంకటేశ్వర్లు, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, షేక్ ఖాజా, బిజెపి నాయకులు కొండిచెట్టి వెంకటరమణయ్య, జనసేన జిల్లా కార్యదర్శి వై రహీముల్లా, షేక్ సందాని పాల్గొన్నారు.

'మన్ కీ బాత్'

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని బొమ్మలాపూర్ గ్రామంలో గల 125వ బూత్ కమిటీలో మరియు మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ 'మన్ కీ బాత్ కార్యక్రమాన్ని దోర్నాల మండల బిజెపి కన్వీనర్ సురవరం గండి వీరారెడ్డి వీక్షించారు. నరేంద్ర మోదీ 3.0లో ఇది తొలి మన్ కీ బాత్‌లో ఎన్నో విషయాలను ప్రస్తావించారు. దేశంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసం చూపించారని, వికసిత్ భారత్ కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. మన్‌కీ బాత్ రేడియో కార్యక్రమం కొన్ని రోజులు ఆగింది కానీ మన్ కీ బాత్ స్ఫూర్తి దేశంలో వికసిస్తూనే ఉందంటూ మోదీ అభిప్రాయపడ్డారు.

పండగలా పెన్షన్ల పంపిణీ చేయాలి

టీడీపీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : గ్రామాలలో పండగలా పెన్షన్ల పంపిణీ నిర్వహించాలని టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి నాయకులకు సూచించారు. సోమవారం తెలుగుదేశం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వృద్ధులు వికలాంగులు వితంతు పెన్షన్లను ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇవ్వనున్నందున టిడిపి నాయకులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొని పింఛన్దారులకు సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో భాగంగా గతంలో ప్రభుత్వం 3000 ఇస్తున్నందున 4000 తో కలిపి మొత్తం 7వేల రూపాయలు అందివ్వడం జరుగు తుందని జూలై మొదటి రోజున ఈ పెన్షన్ పంపిణీ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి మండల పార్టీ నాయకులు కొండు విజయభాస్కర్ రెడ్డి, మండల్ తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, గంజి రాజశేఖర్ రెడ్డి వెన్నా రమణారెడ్డి,బొబ్బ భూపాల్, మన్నేపల్లి రవి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి గంగసాని పూజలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోపాడు రిజర్వాయర్ వద్ద వెలిచియున్న గంగమ్మతల్లి నెల పొంగళ్ళును ఆదివారం నిర్వహించారు. వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్యలు గంగ దేవాలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నీలం వెంకటేశ్వర్లు, రాజ సాహెబ్ పేట నాయకులు నరసింహం పాల్గొన్నారు.

కోర్టు నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A.No.71/2024, O.S.No. 60/2021

మాకినేని వెంకట సుజాత - Petitioner

వర్సెస్

ఈదర రత్నమ్మ మరియు ఇతరులు - Respondents

To

53వ రెస్పాండెంట్, పర్వతనేని నరేంద్ర (ప్రాజెక్ట్ పార్టీ), తండ్రి మాలకొండయ్య, వయస్సు: 36 సంగలు, హిందూ, రాజంపల్లి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మీరు 53వ రెస్పాండెంట్ అయియున్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం విశాలాంధ్ర డైలీ పేపరు ప్రకాశం జిల్లా ఎడిషన్‌లో పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప **తేది: 06-08-2024, ఉదయం 10:30 గంగలకు** మీరుగానీ, మీ తరపున లాయరు గానీ కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన దావాలో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి అక్షేపణలు లేవని భావించి పై తెలిపిన దావాను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

పంగులూరి గోవిందయ్య,
పిటిషనర్ తరపున న్యాయవాది,
బాలాజీ నగర్, ఒంగోలు.
ఒంగోలు, తేదీ : 24-06-2024

కోర్టు నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A.No.72/2024, O.S.No. 60/2021

మాకినేని వెంకట సుజాత - Petitioner

వర్సెస్

ఈదర రత్నమ్మ మరియు ఇతరులు - Respondents

To

53వ రెస్పాండెంట్, పర్వతనేని నరేంద్ర (ప్రాజెక్ట్ పార్టీ), తండ్రి మాలకొండయ్య, వయస్సు: 36 సంగలు, హిందూ, రాజంపల్లి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మీరు 53వ రెస్పాండెంట్ అయియున్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం విశాలాంధ్ర డైలీ పేపరు ప్రకాశం జిల్లా ఎడిషన్‌లో పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప **తేది: 06-08-2024, ఉదయం 10:30 గంగలకు** మీరుగానీ, మీ తరపున లాయరు గానీ కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన దావాలో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి అక్షేపణలు లేవని భావించి పై తెలిపిన దావాను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

పంగులూరి గోవిందయ్య,
పిటిషనర్ తరపున న్యాయవాది,
బాలాజీ నగర్, ఒంగోలు.
ఒంగోలు, తేదీ : 24-06-2024

ప్రాణాలు పోతున్నాయి..!

- ప్రమాదభరితగా జాతీయ రహదారిపై గాడులు
- ఒంగోలు- చీరాల మధ్య నిత్యం ప్రమాదాలు
- కేంద్ర మంత్రి మాట నిలుపుకొనేనా...?

విశాలాంధ్ర నాగులుప్పలపాడు : ఒంగోలు పోతున్నారా..! బాబోయ్ ఆ జాతీయ రహదారిపై జాగ్రత్త. రహదారిపై గాడులను సక్రమంగా చూసుకోవాల్సిందే. రాత్రి వేళ వచ్చే సమయంలో నెమ్మదిగానే రావాలి మరి. ఇవి తరచూ జాతీయ రహదారిపై వారి కుటుంబ సభ్యులు చెప్పే సూచనలు, దీనికి కారణం లేకపోలేదు. ఈ రహదారి..నిర్వహణ లేమితో గాడులు పడి ప్రమాదభరితంగా మారింది. ముఖ్యంగా బ్లాక్ స్పాట్స్ వద్ద మరింత ప్రమాద భరితంగా మారింది, దీంతో తరచూ ఈ రోడ్డుపై ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని ఈ దారి వెంబడి ప్రయాణించాల్సి వస్తోంది.

నిర్వహణ లేమితో ప్రమాదాలు : నాలుగేళ్ల క్రితం త్రోవగుంట- దిగమర్రు జాతీయ రహదారిని అభివృద్ధి చేశారు. 216 నంబరుతో కొత్తరోడ్డు పూర్తి చేశారు. దీని కోసం ఈ ప్రాంతంలో టోల్ వసూలుకు చిన్నగంజాం- ఉప్పుగుండూరు మధ్య టోల్ గేట్ ఏర్పాటు చేశారు. నిత్యం టోల్ వసూలు చేస్తున్నా, నిర్వాహకులు రోడ్డు నిర్వహణను మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ టోలేట్ కాంట్రాక్టర్ కాకుండా నేరుగా సబ్ కాంట్రాక్టర్ డబ్బులు వసూలు చేసుకుంటూ రోడ్డు నిర్వహణ తనకేం సంబంధం లేదని వ్యవహరిస్తున్నట్లు తెలిసింది.

రోడ్డు గాడులతో ప్రమాదాలు : రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు సక్రమంగా పాటించకపోవడంతో రోడ్డులోని శ్లాబుల మధ్య గాడులు మరింత పెరిగాయి. దీంతో ఆ గాడుల్లో ద్విచక్ర వాహనాలు పడి తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ఆ విధంగా రోడ్డుపై పడి తీవ్రగాయాలైన ఘటనలైతే కొకొల్లలు, ఉప్పుగుండూరు ఒంగోలు మధ్య దాదాపు అన్ని బ్లాక్ స్పాట్లల్లో ఈ గాడులున్నాయి. ఉప్పుగుండూరు- నాగులుప్పలపాడు మధ్య నాలుగుచోట్ల ఇలా గాడులున్నాయి. నాగులుప్పలపాడు- చదలవాడ మధ్య మండల కార్యాలయం సమీపంలో ఇదే పరిస్థితి. ఇక మద్దిరాలపాడు- త్రోవగుంట మధ్యలోనైతే ఇలా ఐదు చోట్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. వీటిలో పడి ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు అనేకం ఉన్నాయి.

జాతీయ రహదారిపై పెచ్చులుగా లేచిన రోడ్డు

హైవే పక్కన ఉన్న బాత్రూములకు తాళం

బద్దలుగా పగిలిన జాతీయ రహదారి

టోల్ గేట్

వెలగని వీధి దీపాలు : గాడుల పరిస్థితి అలా ఉంటే ఈ దారి వెంబడి కనీసం ఒక్కచోట కూడా విద్యుత్ దీపాలు వెలగడం లేదు. విద్యుత్ బిల్లులైనా ఖర్చు మిగిల్చుకోవచ్చని కాంట్రాక్టర్ ఉద్దేశ్య పూర్వకంగా నిలిపివేస్తున్నట్లు తెలిసింది. మద్దిరాలపాడు శ్రీజీ కళాశాల వద్ద, గుండ్లకమ్మ వంతెన సమీపంలో నాగులుప్పలపాడు ఊరి ముందర, ఉప్పుగుండూరులో రెస్టారెంట్ల కూడలి విద్యుత్ స్తంభాలు లైట్లు ఉన్నా, ఒక్క రోజు కూడా వాటిని వేయడం లేదు. ఇక ఈ దారిలో మరుగుదొడ్లు మచ్చుకు కూడా వినియోగంలో లేవు. మొక్కుబడిగా రహదారి వెంబడి మరుగుదొడ్లు ఉన్నా, ఒక్క పర్యాయం కూడా తాళాలు తీసి వినియోగించిన దాఖలాలు లేవు. చదలవాడ సమీపంలోని ప్రయాణికుల విశ్రాంత గది కూడా మూలన పడింది. ఇక్కడ మనుషులను ఉంచి వీటిని నిర్వహించాల్సి ఉంది. ఇక రోడ్డు వెంబడి నిత్యం గస్తీ వాహనం తిరుగుతూ ఉండాలి. 1033 టోల్ ఫ్రీ నంబరు ద్వారా దీని సేవలుండాలి. అయితే అది కూడా టోల్ గేట్ వద్ద ఉత్సవ విగ్రహంగానే మిగిలింది.

ప్రాణాలు పోయిన ఘటనలు అనేకం : ఉప్పుగుండూరు- నాగులుప్పలపాడు మధ్య కోల్డ్ స్టోరేజ్ సమీపంలో నాలుగు రోజుల క్రితం ఓ యువకుడు మృతి చెందాడు. మద్దిరాలపాడు శ్రీజీ కళాశాల సమీపంలో ఒంగోలుకు చెందిన వెంకటరెడ్డి అనే యువకుడు మృతి చెందాడు. ఇక్కడ రోడ్డు మలుపులో కనీసం సిగ్నల్స్ కూడా లేకపోవడంతో పొరపాటున రాంగ్ రూట్లో వెళ్లి ఈ యువకుడు మృతిచెందాడు. ఇక ప్రమాదాల బారిన పడి గాయపడడమైతే నిత్యకృత్యమే. ఓ పెట్రోలు బంకు నిర్వాహకుడు తీవ్రంగా గాయపడడంతో కొద్దిలో ప్రాణాలతో బయటపడ్డాడు.

మంత్రి మాట అమలయ్యేనా..! : ఇటీవల కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి మాట్లాడుతూ... రోడ్డు సక్రమంగా లేకపోతే టోల్ వసూలు చేయవద్దని ఆదేశాలు ఇచ్చారు. ఈ రహదారిని కూడా ఆయన బంధువులు అప్పట్లో నిర్మించినట్లు సమాచారం. ఈ మేరకు టోల్ వసూలు నిలిపివేసి తక్షణం రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి - గుడివాడ ప్రసన్న, నీలాయపాలెం

జాతీయ రహదారి వెంబడి నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల మా సోదరుడు రోడ్డుపై వెళుతూ ద్విచక్ర వాహనం టైర్ గాడిలో పడడంతో రోడ్డుపై పడ్డాడు. తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇటువైపు కొత్తగా వచ్చిన యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. తక్షణమే రోడ్డు మరమ్మతులు చేయాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఉంటుంది.

ముందస్తుగా మొక్కజొన్న సాగు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఖరీఫ్ సీజనకు ముందే మండలంలో ముందస్తుగా రైతులు మొక్కజొన్న సాగు చేశారు. మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 20, వేల 500 ఎకరాలు ఉన్నట్లు వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ తెలిపారు. మండలంలో ఎక్కడా లేనంతగా దాదాపు 6500 నుండి 7000 వేల వరకు వ్యవసాయ బోర్లు ఉండగా వీటి ఆధారంగా 18 వేల నుండి 20, వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం లభిస్తుంది. మొక్కజొన్న పంట సాగుకు ఎర్ర నేలలు, నల్ల రేగడి నేలలు అణువుగా ఉన్నందున రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. గత నెల రోజులుగా వందల ఎకరాలలో ఈ పంటను రైతులు సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. గత సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేయగా మంచి దిగుబడి లభించింది. గిట్టుబాటు ధర లభించడంతో ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో ఈ పంటను సాగు చేసేందుకు రైతులు ఉత్సాహం చూపుతున్నారు. ఈ పంటను చీడపీడలు తక్కువగా ఆశిస్తున్నందున పెట్టుబడి తక్కువగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు.

ప్రజాసేవలోనే సంతోషం, ఆనందం

శ్రీరామ్ హాస్పిటల్ అధినేత చాపల వంశీకృష్ణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రజాసేవ చెయటంలోనే సంతోషం, ఆనందం ఉంటుందని శ్రీరామ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే తవనం చెంచయ్య, ఆలా చెంచయ్య స్మారకార్థం ప్రజాశక్తి దినపత్రిక సౌజన్యంతో ఆదివారం మండల పరిధిలోని ఏడుగుండ్లపాడులో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుందు థైరాయిడ్, ఎముకల పటుత్వ పరీక్ష, ఈసిజీ, షుగరు, పాదాల స్పర్శ పరీక్ష, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నెలలో ఏదో ఒక ప్రాంతంలో మెడికల్ క్యాంపు అనేక నిర్వహిస్తూ ఉంటామన్నారు. ఈ వైద్య శిబిరం నందు తమ హాస్పటల్లోని 12 మంది సూపర్ స్పెషాలిటీ వైద్యులతో పాటు సిబ్బంది మొత్తం హాజరవుతారన్నారు. వైద్య శిబిరంలో చెకప్ చేయించుకున్న వారిని మరలా సంప్రదించి వారి యోగక్షేమాలు ఎలా ఉన్నాయో అని తను బృందం వారు అడిగి తెలుసుకుంటామన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మరింత మెరుగుగా వైద్య సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వంశీకృష్ణ తెలిపారు. గ్రామ సర్పంచ్ దాసరి శిల్ప సౌందర్య మాట్లాడుతూ తమ గ్రామంలో ఈ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. శ్రీరామ్ హాస్పటల్ వారు "పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించడంలో ముందుందని అన్నారు. 'వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే తవనం చెంచయ్య, ఆలా చెంచయ్య స్మారకార్థం ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించడం. హర్షించదగ్గ విషయమన్నారు. డాక్టర్ వంశీకృష్ణ ప్రజలకు సేవ చేసేందుకు తపన పడుతుంటారన్నారు. వైద్యంతో పాటు బాగా చదువుకునే పిల్లలను ప్రోత్సహిస్తూ ఉంటారన్నారు. ప్రజాశక్తి బ్యూరో ఎస్వి బ్రహ్మం మాట్లాడుతూ వైద్యం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిన తరుణంలో సేవలకు సరైన వైద్యం అందడం లేదన్నారు. అలాంటి నేపథ్యంలో మెడికల్ క్యాంపుల రూపంలో వంశీకృష్ణ సేవలందిస్తుండటం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. గైనకాలజిస్టు డాక్టర్ చాపల శాంతకుమారి మాట్లాడుతూ చిన్న చిన్న అనారోగ్య సమస్యలను కూడా పట్టించుకోకపోవడం వల్ల అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికి ఈ మెడికల్ క్యాంపు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ వైద్యులు స్థానల ధీరజాబాబు, పల్మనాలజీ వైద్యులు నాగిడి కుమార్ వర్మ ఈ ఎన్ టి వైద్యులు పడికట్టు మౌనికరెడ్డి, వంత వైద్యులు వండలూర్తి సరయు. ఫిజియో థెరపీ వైద్యులు పొక్కినగారి ఏడుకొండలు, డాక్టర్ కుప్పబోయిన వెంకటేశ్వర్లు, ఆర్ఎంపి. వైద్యులు కె. బాలచంద్రం ఆసుపత్రి పిఆర్ నల్లగట్ల చిరంజీవి. ప్రజాశక్తి డెస్ట్ ఇన్చర్జ్ ఆర్ తారక రామారావు. సర్క్యులేషన్ ఇంచార్జ్ బ్రహ్మయ్య, గ్రామ సూజీ సర్పంచి మండవ హరిప్రసాదు, మాజీ ఎ.ఎం.సి డైరెక్టర్ దాసరి రమేష్, తెలుగు రైతు సంఘం నాయకుడు అంజిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రామారావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - మార్టూరు : మంచికి మారుపేరైన మార్టూరు శాఖ గ్రంథాలయ పాలకులు పదవీ విరమణ చేయటం ఎంతో బాధగా ఉందని పలువురు వక్తలు అన్నారు. మార్టూరు శాఖ గ్రంథాలయం నందు పావులూరి జానకి రామారావు అది పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. గ్రేడ్ 3 గ్రంథాలయ పాలకులుగా ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు.కార్యక్రమానికి ప్రకాశం జిల్లా సంస్థ కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి అధ్యక్షులుగా బృందావనం లక్ష్మీనాద్ వ్యవహరించారు. గౌరవ అతిథిగా ప్రకాశం జిల్లా యూనియన్ నాయకులు ఏ ప్రసాద్ పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె రూరల్ రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో పట్నంలోని ఉప్పూడి రోడ్డులో గల వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ నందు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు సి బృందిచే ఆదివారం నిర్వహించిన 20వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి రోగుల నుండి ఈసీఎస్ స్పందన లభించిందని క్లబ్ అధ్యక్షులు ఎంఎం సక్సేనా తెలిపారు. ఈ శిబిరాన్ని రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ ప్రారంభించారు.రేపల్లె పరిసర ప్రాంతాల నుండి ఈ శిబిరానికి పురుషులు, మహిళలు ఎక్కువ సంఖ్యలో శిబిరానికి హాజరయ్యారు.శంకర కంటి ఆసుపత్రి వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు .కొంతమందిని శంకర్ కంటి ఆసుపత్రికి వైద్యం నిమిత్తం ఎంపిక చేసినట్లు సక్సేనా తెలిపారు .వైద్య శిబిరం నిర్వహించిన రేపల్లె రూరల్ రోటరీ క్లబ్ నిర్వాహకులను అనగాని శివప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ల బృందమును ముఖ్యఅతిథిగా పాల్గొన్న శివ ప్రసాదును రోటరీ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు కార్యదర్శి ఏ శివశంకర ప్రసాద్, క్యాంపు కోఆర్డినేటర్ మల్లెల రామచంద్రరావు ,సోమేశ్వరరావు ,సతీష్ బాబు, వై బుచ్చిరావు ,నాగమల్లేశ్వరరావు, జి బాపారావు, క్లబ్ సభ్యులు ,వైద్య బృందం, సిబ్బంది పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు చిరస్మరణీయం

- ఎస్పీ వకుల్‌జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పదవీ విరమణ పొందిన పోలీసులను కొనియాడారు. పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులు, ఒక హోంగార్డ్‌ను జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎస్పీ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి విరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా కలవవచ్చునని, సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సమక్షంలో పదవీవిరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులు, హోంగార్డ్‌లకు పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

- ఉద్యోగ విరమణ పొందింది వీరే...

- బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ లో మహిళ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పి.శ్యామలా దేవి 1984 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి వివిధ హోదాలలో సుమారు 40 సంవత్సరాల పాటు విశేష సేవలందించారు. వీరి సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2021 సంవత్సరంలో సేవా పథకం అందజేశారు.

- బాపట్ల ఎస్.బి విభాగంలో ఎస్.ఐగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఐ.మస్తానయ్య 1982 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి వివిధ హోదాల్లో సుమారు 41 సంవత్సరాల పాటు విశేష సేవలందించారు.వారి సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2021 సంవత్సరంలో సేవా పథకం అందజేశారు.

- బాపట్ల జిల్లా కమ్యూనికేషన్ విభాగంలో ఎస్.ఐగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన బి.రాజమణి 1990 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి వివిధ హెూదాలలో సుమారు 34 సంవ త్సరాల పాటు విశేష సేవలందించారు.

- బాపట్ల జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన షేక్.కరీముల్లా 1984 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి వివిధ హోదాలలో సుమారు 39 సంవత్సరాల పాటు విశేష సేవలందించారు.

- బాపట్ల జిల్లా చీరాల 1టౌన్ పోలీస్ స్టేషన్ లో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన కె. కోటేశ్వరరావు 1982 సంవత్సరంలో పోలీస్ శాఖలోకి ప్రవేశించి వివిధ పోలీస్ స్టేషన్ లలో సుమారు 42 సంవత్సరాల పాటు విశేష సేవలందించారు. వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాస్ రెడ్డి , అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మండలంలో అభివృద్ధి పనులు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే మండలాన్ని అభివృద్ధి పథంలో ఉండే విధంగా కృషి చేయాలని రేపల్లె మండల ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎంపీపీ పెనుమాల సుశీల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న సభ్యులు ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను సమావేశం దృష్టికి ఎంపిటిసిలు ,సర్పంచులు తీసుకువచ్చారు ముఖ్యంగా నీటిపారుదల, ఉపాధి హామీ, విద్యుత్తు, ఇరిగేషన్ ,వైద్య ఆరోగ్య శాఖలకు సంబంధించి సర్పంచులు, ఎంపిటీసీలు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖ అధికారులు వివరణ ఇచ్చారు. ప్రతి శాఖకు సంబంధించి ఆయా శాఖల ద్వారా మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమావేశంలో సమీక్షించడం జరిగింది.ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులురాలు రావు నెహ్రూ, లక్ష్మి కుమారి, పీ తా వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఫరీద్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణా నదిలో వ్యక్తి గల్లంతు

విశాలాంధ్ర, కొల్లూరు : కృష్ణా నదిలో మునిగి ఓ యువకుడు గల్లంతైన సంఘటన మండలపరిధిలోని జువ్వలపాలెం వద్దనున్న కృష్ణా నదిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు భట్టిప్రోలు మండల అద్దేపల్లికి చెందిన గార్యాల కోటయ్య (26) హోటల్లలో వంట మాస్టర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం తన మిత్రుడి పుట్టినరోజు అవడంతో తన ఎనిమిది మంది మిత్రులతో కలసి జువ్వలపాలెం నదీ తీరానికి వెళ్లారు. నదిలో నిలిపి ఉంచిన పడవను ఎక్కేందుకు తనతోపాటు మరో ఇద్దరితో ప్రయత్నిస్తుండగా, పడవ కదిలి నీళ్లలోకి వెళ్లడంతో కోటయ్య ప్రమాదవశాత్తు జారి నీటిలో పడి గల్లంతయ్యాడు.

నదిలో యువకుడు గల్లంతైన సమాచారం అందుకున్న కొల్లూరు పోలీసులు అతని కోసం గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

ప్రజలను జాగృతం చేసిన రాయప్రోలు

విశాలాంధ్ర - బాపట్ల : తన అద్భుతమైన దేశభక్తి కవిత్వంతో మహాకవి రాయప్రోలు సుబ్బారావు ప్రజలను జాగ్రతం చేశారని పోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు. రాయప్రోలు సుబ్బారావు 40వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పురపాలక ఉన్నత పాఠశాలలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశమేగినా, ఎందు కాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని అంటూ నినదించారన్నారు. తెలుగు తల్లి అనే భావనకు ఆయనే ప్రాణం పోశారన్నారు. ఆ విధంగా బాపట్లను తెలుగు తల్లి పుట్టినిల్లుగా తీర్చిదిద్దారని తెలిపారు. తన ప్రబోధ కవిత్వంతో రాయప్రోలు ఆంధ్రులలో ఐక్యత తెచ్చారన్నారు.ఆంధ్ర కవిత్వంపై అధునాతన ముద్ర వేసిన వారిలో రాయప్రోలు అగ్రగణ్యులుగా అభివర్ణించారు. ఆమలిన శృంగార భావనకు ఆయన శ్రీకారం చుట్టారని తెలిపారు. నవ్వ కవిత్వ ప్రవక్తగా, అభినవ నన్నయగా ఖ్యాతి గడించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ,రాఘవరావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గోపీకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలి: కేసన

విశాలాంధ్ర - కర్లపాలెం : భవిష్యత్తు ఆశలు కుమారుడు మీదే పెట్టుకుని జీవిస్తున్న తల్లిదండ్రులకు తీరని నష్టం కలిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. కర్లపాలెం మండల యాజలి గ్రామానికి చెందిన దాసరి కృష్ణ కుటుంబాన్ని ఆదివారం ఆయన పరామర్శించారు. ఇటీవల అమెరికాలో దుండగులు దాడి చేసి దాసరి గోపీ కృష్ణను కాల్చివేయడంతో మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకులు తెలపగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో అప్పులు చేసి అమెరికా కి వెళ్ళిన గోపీకృష్ణ మృతుడై పార్థివ దేహం తల్లిదండ్రులు రావడం చాలా బాధాకరం అన్నారు. చిన్న వయసులోనే భర్తను కోల్పోయిన తన భార్యకు ప్రభుత్వమే అండగా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గోపీకృష్ణ తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చేసే వారికి భరోసాగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కోరారు. త్వరలో సీఎంను కలవనున్న సందర్భంలో ఆ కుటుంబం సహాయంపై మాట్లాడతానని ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, న్యాయ సలహాదారుడు నటరాజన్, ఆ సంఘం ఎంప్లాయిస్ విభాగం జిల్లా అధ్యక్షుడు కూరపాటి సత్యం రాజు, కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల సురేష్, కేసన స్వాములు పాల్గొన్నారు.

నేటి నుండి నూతన చట్టాలు అమలు

పోలీస్ అధికారులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : గుంటూరు రేంజ్ పరిధిలోని పోలీస్ అధికారులకు ఆదివారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నూతన చట్టాలపై బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ , పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గర్గ్‌లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతన చట్టాలపై అధ్యయనం చేసిన నిష్ణాతులు, ఐపీఎస్ అధికారులకు శిక్షణనిచ్చే రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఇ.దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన చట్టాల గురించి పోలీస్ అధికారులకు క్లుప్తంగా వివరించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ గత చట్టాలలోని లోపాలను సవరించి, ప్రస్తుత సాంకేతికతకు అనుగుణంగా పటిష్టంగా రూపొందించబడిన నూతన చట్టాలు జూలై 1 నుండి దేశ వ్యాప్తంగా అమలులోకి రానున్నాయన్నారు. నూతన చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా గుంటూరు ఐజీ ఆదేశాలతో రేంజ్ పరిధిలోని పోలీస్ అధికారుల సందేహాలను నివృత్తి చేసేందుకు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన చట్టాలపై అధ్యయనం చేసిన నిష్ణాతులు, ఐపీఎస్ అధికారులకు శిక్షణనిచ్చే రిటైర్డ్ ఐపీఎస్ అధికారి శ్రీ ఇ.దామోదర్ గారు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని రేపటి నుండి అమలులోకి రానున్న భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి.ఎన్.ఎస్.ఎస్), భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్), భారతీయ సాక్ష్యా అధినియం (బి.ఎస్.ఎ) చట్టాల గురించి, పాతచట్టాలు - కొత్త చట్టాల మధ్య వ్యత్యాసాలు గురించి పోలీస్ అధికారులకు క్లుప్తంగా వివరించి, వారు అడిగిన సందేహాలను నివృత్తి చెయ్యడం జరిగిందని తెలిపారు. భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి) స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సి.ఆర్.పి.సి) స్థానంలో భారతీయ నగరిక్ సురక్ష సంహిత (బి.ఎన్.ఎస్.ఎస్), భారతీయ సాక్ష్యాల చట్టం (ఐ.ఇ.ఎ) స్థానంలో భారతీయ సాక్ష్యా అధినియం (బి.ఎస్.ఎ) చట్టాలు రేపటి నుండి అమలుకానున్నాయి. ఈ కార్యక్రమంలో గుంటూరు రేంజ్ పరిధిలోని 5 జిల్లాల ఎస్పీ లు, ఎస్.ఐ ఆ పై స్థాయి అధికారులు పాల్గొన్నారు.

దేశమ్మ తల్లికి సారె సమర్పణ

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని అముదాలపల్లి గ్రామ దేవత శ్రీ దేశమ్మ తల్లి అమ్మవారికి ఆదివారం నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య దంపతులు మేళతాళాలతో వైభవంగా అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలకు దేశమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సుబ్బయ్య యువసేన, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు ఉప్పుటూరి

విశాలాంధ్ర - బాపట్ల : క్రమశిక్షణకు మారుపేరు ఉప్పుటూరి నాగేశ్వరరావు అని జిల్లా అటవీశాఖ అధికారి ఎల్. భీమయ్య తెలిపారు. బాపట్ల మండలం ముత్తాయపాలెం ఫారెస్ట్ నర్సరీలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఉప్పుటూరి నాగేశ్వరరావు పదవీ విరమణ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో, క్రమశిక్షణలో మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన సర్వీసులో ఒక రివార్డు, నాలుగు అవార్డులు తీసుకున్నారన్నారు. 29 సంవత్సరాలు సర్వీస్ లో వివాద రహితులుగా, సౌమిడీగా బాధ్యతలు నిర్వహించారన్నారు. నాగేశ్వరరావు చేసిన సేవలు కొనియాడారు.నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి.వి రమణారావు రేంజ్ ఆఫీసర్, ఎస్.కె ఖాదర్ మస్తాన్ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, శ్రీనివాస రావు సూపర్డెంట్, కమలయ్య రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, ఫారెస్ట్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన ఎంపీ తెన్నేటి

విశాలాంధ్ర - బాపట్ల : ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బాపట్ల ఎంపి. తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో చంద్రబాబు హయాంలో 9 ఏళ్ళ పాటు ఐపియస్‌గా వివిధ హోదాలలో పనిచేసి, ప్రస్తుతం పార్లమెంట్ సభ్యునిగా అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ వ స్కిల్ సెన్సెస్ లాంటి అద్భుతమైన ప్రాజెక్ట్‌లలో కలిసి పనిచేయుటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

పింఛన్‌దారులకు ప్రభుత్వం రెట్టింపు భరోసా

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ప్రతిష్టాత్మకంగా జూలై 1న చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు దేవరపల్లిలో ప్రారంభించనున్నారు. సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ ని ఎమ్మెల్యే ఏలూరి లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి సొమ్మును పంపిణీ చేయనున్నారు. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా 43,533 వేల పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. దేశ చరిత్రలో ఒక సీఎం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు,అధికారులు లబ్దిదారులు చెంతకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం ఇదే తొలిసారి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని దానిలో భాగంగానే ముఖ్యమంత్రి స్వయంగా పెన్షన్ల పంపిణీకి చెంతకు వెళ్తున్నారని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ పై అనేక దుష్ప్రచారాలు చేసి పెన్షన్ దారులను మానసిక క్షోభకు గురి చేసిందన్నారు. ప్రజలందరూ మోసకారి వైసిపి పాలనకు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ దారులకు రెట్టింపు భరోసా అందించడం జరుగుతుందన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పెన్షన్ దారులకు నేరుగా ఇంటి వద్దకే సొమ్ము అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మేనిఫెస్టోలో చెప్పిన అన్ని హామీలను అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉంటారన్నారు. అన్ని గ్రామాలలో నాయకులు కార్యకర్తలు అధికారులతో సమన్వయంతో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. అర్హులందరికీ పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అని రంగాలలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానన్నారు. ప్రతి పేదవానికి మేలు జరిగేలా పాలన కొనసాగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగించాలన్నారు. నాయకులు అధికారులు లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని సూచించారు. ఏ ఒక్కరి కోసం పెన్షన్ పంపిణీ నిలుపు దల చేయవద్దని పేర్కొన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా పండగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా సాగాలన్నారు.

ఉదయం నుంచే ఫించన్లు పంపిణీ

- ఎమ్మెల్యే వేగేశన పిలుపు

విశాలాంధ్ర - బాపట్ల : ఉదయం 6 గంటల నుంచి ఫించన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుందని పార్టీ శ్రేణులు అధికారులతో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. బాపట్ల నియోజకవర్గంలో సోమవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు అధికార యంత్రాంగంతో పాటు వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లను లబ్దిదారులకు అందజేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా 3000 పెన్షన్‌ను నాలుగు వేలుగా పెంచడంతోపాటు, విభిన్న ప్రతిభావంతులకు 6000 రూపాయలు పెన్షన్ పెంచి వారికి మరింత ధైర్యాన్ని కల్పిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీ ప్రెసిడెంట్లు ఉదయం 6 గంటల నుండే పెన్షన్ లు పంపిణీ చేసి ఆ చిత్రాలను పార్టీ కార్యాలయంకు, సోషల్ మీడియాలో పోస్టు చేయాలని ఆయన పార్టీ నేతలకు ఆదేశాలు ఇచ్చారు.

కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి

విశాలాంధ్ర - వేమూరు : జాబు కార్డు కలిగిన ఉపాధి కూలీలకు తప్పనిసరిగా పనులు కల్పించాలని ఎంపీడీవో శేషగిరిరావు తెలియజేశారు.ఆదివారం ఉపాధి పనుల ఆడిట్లో భాగంగా మండలంలోని పెరవలిపాలెం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల ద్వారా పనులు చేసినటువంటి కూలీలకు వేతనాలు అందిన విధానాలను, సామాజిక పెన్షన్లు పంపిణీకి సంబంధించి వివరాలను ఆడిట్ బృందం తనిఖీ చేసిందన్నారు. ఆడిట్ జరిగిన విధానాలను గ్రామ సభలో చదివి వినిపించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విష్ణు మొలకల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శివ పార్వతి, ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం లోని గవినివారిపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ యాదలమ్మ తల్లి తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొని ప్రజలతో మాటామంతీ నిర్వహించారు. స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పెద్దవరం గ్రామ కంకర మిషన్ సమీపంలో ఆదివారం మృతదేహాన్ని కనిపించింది. స్థానిక ఎస్సై శ్రీకాంత్ తెలియజేసిన వివరాల ప్రకారం అయినవోని లక్ష్మయ్య (55) తండ్రి ఏదన్న ముదిరాజు కొలవనకు చెందినవారని గోపాలపేట మండలం వనపర్తి జిల్లా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తిగా గుర్తించారు. ఇతను సుమారు 20 రోజుల క్రితం మృతి చెంది ఉంటాడని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మొత్తం నిమిత్తం దరిశి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జాన్ సుందరంకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ఆర్టీసి డిపో మేనేజర్‌గా పనిచేస్తూ ఆదివారం పదవీ విరమణ చేసిన దేవరపల్లి జాన్ సుందరంను డిపో గ్యారేజీ వర్కర్స్, ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఆర్టీసీ గ్యారేజీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాన్ సుందరం దంపతులను ఆర్టీసీ యూనియన్ నాయకులు గ్యారేజీ సిబ్బంది, డిపో ఉద్యోగులు ,సిబ్బంది పూలమాలలతో శాలువాలతో డిఎం దంపతులను ఘనంగా సత్కరించారు. డిపో మేనేజర్‌గా జాన్ సుందరం చేసిన సేవలను ఉద్యోగులతో కలిసిమెలిసి వ్యవహరించిన తీరు గురించి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, వైయస్సార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, పాల్గొని ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు . ఆర్టీసీ డిపో ఇన్చార్జి మేనేజర్ గా తెనాలి డిపో మేనేజర్ రాజశేఖర్ నాయక్ ఆదివారం పదవి విరమణ చేసిన రేపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ జాన్ సుందరం స్థానంలో తెనాలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ నాయక్ ఇన్చార్జి గా నియమిస్తూ బాపట్ల జిల్లా ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారి విజయ కుమార్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కమ్మ జన సేవా సమితి, శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని గుంటూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరం ఆదివారం కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటి అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మ జన సేవా సమితి తరపున గత కొన్ని సంవత్సరాలుగా ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నమన్నారు. వైద్య శిబిరంలో సుమారు 200 మంది పరీక్షలు నిర్వహించారన్నారు. ఎంపిక చేసిన వారిని కంటి లోపల అద్దం అమర్చి శస్త్ర చికిత్స భోజనం, వసతి సౌకర్యం శంకర్ కంటి ఆసుపత్రి పెదకాకాని గుంటూరు వారు సమకూర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బైపిన్ రాహుల్, డాక్టర్ అబోలి, సెక్రటరీ ఆర్. వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీ కె. శ్రీనివాసరావు, ట్రెజరర్ ఇ.హరిబాబు, శంకర్ కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నీటి గుంటలోపడి చిన్నారులు మృతి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం తూర్పు వీరాపాలెం చిన్నారులు నీటి కుంటలో పడి మృతి చెందరూ తెలుగుదేశం పార్టీ నాయకులు కడియాల లలిత్ సాగర్ విషయం తెలిసిన వేంటనే బాధిత కుటుంబాలను ఓదార్చారు. మీకు అండగా ఉంటామని అన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్నారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పండుగలా పింఛన్లు పంపిణీ చేయాలి

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం రాజంపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉదయం 8 గంటలకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని దర్శి నియోజకవర్గం కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ప్రతి గ్రామంలో అధికారులతో పాటు అర్హులందరికీ ఇంటికి వెళ్ళి పారదర్శకంగా పెన్షన్లు పంపిణీ జరిగేందుకు ముందుండి పనిచేయాలని ఆదేశించారు. ఎక్కడా లేనివిధంగా చరిత్రలో తొలిసారిగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదేవిధంగా రాష్ట్రంలోని మంత్రులు ప్రజాప్రతినిధుల చేతుల మీదగా ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్లను ఒక పండుగలాగా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఇంట్లో వెలుగులు నింపనున్నారు. మన పార్టీ నాయకులు కార్యకర్తలు చంద్రబాబు మన ప్రభుత్వం అందించే 4000 పెన్షన్ గురించి అదేవిధంగా ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన మూడు నెలల కాలంలో లోని కలిపి రేపు ప్రతి అవ్వకు ప్రతి తాతకు 7000 పెన్షన్ అందజేయడం జరుగుతుందని తెలియజేయాలని లక్ష్మి అన్నారు. అదేవిధంగా వికలాంగులకు వితంతువులకు కూడా పెన్షన్లు ఇంటి వద్దనే అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ పండుగను జయప్రదం చేయాలని కోరారు.

ఉచిత మెగా క్యాంపునకు అనుహ్య స్పందన

విశాలాంధ్ర-దర్శి : పట్టణంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదివారం చేపట్టిన ఉచిత మెగా వైద్య శిబిరానికి జనం పోటెత్తారు. దర్శి నియోజకవర్గంలోని గ్రామాల నుండి వైద్య సేవల కోసం పెద్ద ఎత్తున హైస్కూల్ ఆవరణకు తరలివచ్చారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన మెడికల్ క్యాంపు సాయంత్రం 4.30 గంటల వరకు కిక్కిరిసి జనం తో కౌంటర్లన్నీ నిండిపోయాయి. విశ్రాంతి లేకుండా డాక్టర్ బృందం వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెడికల్ కిట్లను అందజేశారు. వచ్చిన రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా ఫుడ్ ప్యాకెట్లు ఫ్రూట్స్ మంచినీరు నిర్విరామంగా అందజేసే ఏర్పాటులో ఎలాంటి లోపాలు లేకుండా మన పార్టీ శ్రేణులు, అధికారులు, వైద్య సిబ్బంది పనిచేశారు. అక్కడ వైద్య శిబిరంలో దాదాపు 5260 ఓపీలు నమోదు అయ్యాయి. అంతేకాక వారి బంధుమిత్రులతో పార్టీ శ్రేణులతో ఈ మంచి కార్యక్రమానికి అనుహ్యస్పందన లభించింది. జనం ఉదయం నుంచి జననేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వైద్యవృత్తి పరంగా చేపట్టిన ప్రజాసేవలో తొలి ఘట్టం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆమె సేవ కార్యక్రమానికి ఆశీర్వాదాలు అందించారు. మరోసారి గొట్టిపాటి ఆడబిడ్డగా ప్రజా సేవకురాలుగా ప్రజలకు అవసరమైన వైద్య సేవ అందించి దర్శి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని పలువురు వృద్ధులు పెద్దలు మాట్లాడుకోవడం కనిపించింది. రాజకీయాల కోసం కాకుండా ప్రజల కోసం ప్రజల అవసరాల కోసం ప్రజారాజ్యం కోసం ఈ మంచి మెడికల్ క్యాంపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ప్రజానేత నారా చంద్రబాబునాయుడు ఉప

ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డాక్టర్ లక్ష్మీ చేపట్టిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు అనుహ్య స్పందన లభించింది. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఇది ప్రారంభం మాత్రమేనని ఈ తొలి అడుగు మాత్రమేనని.. ప్రజల ఆర్యోగం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం అని ప్రతినిత్యం నేను ప్రజలతో ఉండి ప్రజాసేవ కోసం నిరంతరం పాటు పడతానని వైద్యపరంగా నాకు తెలిసిన వైద్యం మాతోటి వైద్యుల సహకారంతో ప్రజలకు అవసరమైన ఈ మెడికల్ క్యాంపును చేపట్టానని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ తో పాటు డాక్టర్ కడియాల లలిత సాగర్ డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తదితర డాక్టర్ల బృందం వైద్య సేవలు అందించిన వారిలో ఉన్నారు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పల్లా శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-దర్శి : టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా నూతన బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాసరావును మంగళ గిరిలోని పార్టీ కేంద్ర కార్యాల యంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి దర్శి నియో జకవర్గం బిసి నాయకులు శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బిసి నాయకులు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌తో మాట్లాడుతూ దర్శి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలని, బిసిలకే ఏఎంసి పదవి దక్కేందుకు తమ వంతు పూర్తి సహకారం కావాలని పల్లా శ్రీనివాస్‌ను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తుంది. దాదాపు 23 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడుతున్న బేళ్ళ శ్రీనివాస్ యాదవ్‌కు ఏఎంసీ చైర్మన్ పదవి దక్కడం న్యాయమని, 2014లో సైతం బీసీలకు అన్యాయం జరిగిందని, ఈసారి బీసీలకే దర్శి ఏఎంసి పదవి దగ్గర పార్టీ అధిష్టానం సహకారం అందించాలని కోరినట్లు తెలుస్తోంది.

బీసీల మద్దతు నాకే - బేళ్ళ శ్రీనివాసరావు

దర్శి నియోజకవర్గంలోని బిసిలు ఐక్యంగా పోరాటం చేసేందుకు సిద్ధమని బేళ్ళ శ్రీనివాసరావు తెలిపారు. బిసిల మద్దతు నాకే ఉందని ఎఎంసి పదవి బిసిలకు కేటాయించి ఎంపిక చెయ్యాలని కోరారు.

అక్రమ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-పామూరు : గత ఐదు సంవత్సరాలు నుండి పేదల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వైసీపీ నాయకుడు గుట్టురట్టయింది. శనివారం రాత్రి 11.30 గంటల సమయంలో అక్రమ బియ్యాన్ని నిల్వ ఉంచిన గోదాంపై పోలీసులు దాడి చేసి 223 బస్తాలను స్వాధీనం చేసుకున్న సంఘటన వెలుగులోనికి వచ్చినది. మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు చేనికల శ్రీనివాసులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతా లకు రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. అధికా రం కోల్పోయిన తర్వాత కూడా తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు సమాచారం. ముందస్తు సమాచారం మేరకు సీఐ రామానాయక్, ఎస్ఐ సైదులు బాబులు తమ సిబ్బంది తో వెళ్లి కనిగిరి రోడ్డు లోని అద్దె గోదాము పై దాడులు నిర్వహించి అక్రమ వ్యాపారి చెనికెల శ్రీనివాసులు ను అదుపులోకి తీసుకున్నారు. పంచినామా నిర్వహించి అక్రమ రేషన్ బియ్యం ను రెవెన్యూ అధికారులకు అప్పగించారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లాను కలిసిన గరటయ్య

విశాలాంధ్ర - అద్దంకి : టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుని అద్దంకి మాజీ ఎమ్మెల్యే టీడీపీ బాపట్ల పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ బాచిన చెంచు గరటయ్య ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గరటయ్యతోపాటు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ సభ్యులు జంగా కృష్ణమూర్తి, బాపట్ల మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన్ రెడ్డి ఉన్నారు.

భారత జట్టుకు రోటరీ సభ్యులు అభినందనలు

విశాలాంధ్ర - అద్దంకి : వెస్టిండీస్ లోని బార్బడోస్ లో జరిగిన టి20 వరల్డ్ కప్ పోటీలో ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికా ను ఓడించి టి20 ప్రపంచ క్రికెట్ కప్పును గెలుచుకున్న భారత క్రికెట్ జట్టుకు స్థానిక రోటరీ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఆదివారం స్థానిక రోటరీ కార్యాలయంలో భారత్ టీం ఘన విజయాన్ని సెలబ్రేట్ చేసుకొని మిఠాయిలు పంచిపెట్టారు. ఫైనల్ మ్యాచ్ లో రోహిత్ శర్మ. విరాట్ కోహ్లీ. హార్దిక్ పాండ్యా. జస్ప్రీత్ బుమ్రా అక్షర్ పటేల్. సూర్య కుమార్ యాదవ్ సమిష్టి కృషితో భారత్ అద్భుతమైన విజయం సాధించిందని రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ తెలియజేశారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు చప్పిడి వీరయ్య నంది రెడ్డి శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ మల్లాది శ్రీనివాసరావు,కొల్లా భువనేశ్వరి, పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి,మన్నం త్రిమూర్తులు పాల్గొన్నారు.

నాలాది దాసుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : స్టేట్ బ్యాంక్ ఉద్యోగిగా ఉద్యోగ విరమణ చేస్తున్న మాజీ సైనికుడు నాలాది దాసుకు మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అసోసియేషన్ సభ్యులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. బాపట్ల పట్టణంలోని వివేకానంద కాలనిలో బాలినేని మాధవి కళ్యాణ మండపంలో జరిగిన మాజీ సైనికుడు నాలాది దాసు ఉద్యోగ విరమణ సన్మాన సభకు మాజీ సైనికులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మిలటరీలో సంపూర్ణ సేవలు అందించిన తరువాత తిరిగి మరలా స్టేట్ బ్యాంక్‌లో కూడా రెండవ ఉద్యోగం పొందటమే కాకుండా మంచి పేరు పొంది ఉద్యోగ విరమణ పొందటం మాజీ సైనికులకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు పువ్వాడ యల్లమంద, డి వెంకటేశ్వర్లు, ఎస్బి ఐ.శ్రీనివాసరావు, పసుపులేటి ప్రసాద్, వి.నాగరాజు, ఈశ్వర రెడ్డి, గవిని కోటేశ్వర రావు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో

టీడీపీ నాయకులు భాగస్వామ్యం కావాలి

- రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : జూలై 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని రెవెన్యూ,రిజిస్ట్రేషన్లు స్టాంపుల శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జూలై 1వ తేదీన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం హట్టాసంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానుందనని అన్నారు. ఏప్రిల్ మాసం నుండి పెంచిన పెన్షన్‌ను జూలై 1 నుండి ప్రభుత్వ అధికారులు, మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు, డివిజన్, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు, ఇతర పదవుల్లో ఉన్న నాయకులు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు అనగాని తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇంటింటికీ పింఛన్ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా రూ. 3000 పింఛన్ నాలుగు వేలుగా పెంచడంతోపాటు, విభిన్న ప్రతిభావంతులకు 6000 రూపాయలు పెన్షన్ పెంచి వారికి మరింత ధైర్యాన్ని కల్పిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీ ప్రెసిడెంట్లు ఉద యం 6 గంటల నుండే పెన్షన్ లు పంపిణీ చేసి ఆ చిత్రాలను పార్టీ కార్యాలయానికి , సోషల్ మీడియాలో పోస్టు చేయాలని ఆయన పార్టీ నేతలకు ఆదేశాలు ఇచ్చారు.రేపల్లె నియోజకవర్గంలో సోమ వారం ఉదయం 9 గంటలకు రేపల్లె మండలం పేటేరులో ఉదయం 9.30 లకు రేపల్లె టౌన్ 13 వ వార్డు లో,10 గంటలకు నిజాంపట్నం జల్దా బజార్ లో11 గంటలకు నగరం మండలం చినమట్లపూడి లో 11.30 గంటలకు చెరుకుపల్లి మండలం నడింపల్లిలో జరిగే పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని పార్టీ నాయకులు తెలిపారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని,అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదలకు బాసటగా నిలుస్తానని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.చీరాల హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోటరీ కమ్యూనిటీ హాలులో ఎమ్మెల్యే ఆత్మీయ సన్మాన సభ పోలుదాసు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి నుండి రాష్ట్రంలో పెన్షన్ల జాతర ప్రారంభమవుతుందని,పేదలకు సంక్షేమం ఇంటింటికీ అందేలా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారన్నారు.నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలు తీరుస్తానని చీరాల తీరా ప్రాంతంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా చర్యలు చర్యలు తీసుకుంటామన్నారు.నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్ కచ్చితంగా నియంత్రణలో పెడతామని ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించే వారిని ఉపేక్షించేది లేదన్నారు.నియోజకవర్గంలో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే సున్నితంగా తన దృష్టికి తీసుకురావాలని, రాబోయే ఐదు సంవత్సరాల్లో జనరంజకమైన పాలన చూస్తారన్నారు.అనంతరం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కొండయ్య ను శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చం,జ్ఞాపికను అందజేశారు. వాకర్స్‌కి అవసరమైన వాకింగ్ ట్రాక్,పార్కులో గ్రీనరీ, కూర్చోవటానికి సిమెంట్ బల్లలు ఏర్పాటు ఏర్పాటు చెయ్యాలని వాకర్స్ సభ్యులు కోరగా ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు.చీరాలలో ఏర్పాటు చేయబోయే అన్న క్యాంటీన్ కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ.50,000లు డొనేషన్ అందించి వృద్ధాశ్రమాలకు కొండయ్య చేతుల మీదుగా నాలుగు బస్తాలు బియ్యం వంగర పూర్ణచంద్ర రావు, పచ్చిపులుసు వెంకటస్వామి సహకారంతో అందించారు.ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, మామిడాల శ్రీనివాసరావు,చీరాల కృష్ణమూర్తి, శీరాం రమేష్, దేగల తిరుపతిరావు,అమరా వీరాంజనేయులు, నారాయణమూర్తి,వాకింగ్ సభ్యులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న అభిమానులు

విశాలాంధ్ర - పర్చూరు : రాష్ట్రంలో టీడీపీ, పర్చూరులో ఏలూరి సాంబశివరావు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన 150 మంది చెరుకూరు గ్రామస్థులు ఆదివారం కొండపాటూరు పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తలనీలాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకున్న వారిలో నాయకులు దాసరి రామకృష్ణ, నెర్సు రమేష్, నెల్లూరి మాధవరావు, రాముడు, నెర్సు అజయ్, నెర్సు సుబ్బారావు, నెర్సు పెద్దబాబు, నెర్సు నాగేశ్వరరావు, గద్దం నాగేశ్వరరావు, దప్పుకూడి మస్తాన్, షేక్ మసూద్, పఠాన్ జిలాని తదితరులు ఉన్నారు.

ఉద్యోగ సేవలు గుర్తింపునిస్తాయి



విశాలాంధ్ర - పర్చూరు : ప్రతి ఉద్యోగి చేసిన సేవలు గుర్తింపునిస్తాయని విద్యుత్తు డీఈఈ రమేష్ బాబు తెలిపారు. స్థానిక విద్యుత్తు ఉపకేంద్రములో ఆదివారం వేల్పూరి ఆంజనేయులు విద్యుత్తు లైన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ.. పదవి విరమణ పొందారు. వేల్పూరి దంపతులను విద్యుత్ అధికారులు, సిబ్బంది పూలదండలతో శాలువతో ఘనంగా సత్కరించారు. ఆంజనేయులు సేవలను కొనియాడారు. విద్యుత్తు సిబ్బంది రమేష్ నాయక్, సచివాలయ ఉద్యోగులు రత్తయ్య, యలమంద, విద్యుత్తు సిబ్బంది ఉన్నారు.

నేడు ఇంటి వద్దే పింఛన్ల పంపిణీ

- ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర - రేపల్లె : ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, వితంతువులు ,తదితర 11 రకాలకు చెందిన పెన్షన్ దారులకు ఫించను సొమ్మును రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచిన నేపథ్యంలో జూలై 1 వ తేదీన రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే , జూన్ మాసాలకు సంబంధించి పెరిగి పింఛను నెలకు రూ. 1,000 చొప్పున మూడు మాసాల ఎరియర్స్ కలుపుకుని మొత్తం రూ.7,000లను సచివాలయ సిబ్బందిచే ఇంటి వద్దే పంపిణీ చేయడం జరుగుతుందని రేపల్లె మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. పాక్షిక దివ్యాంగులకు రూ.3 వేల నుండి రూ.6 వేలకు ఫించను సొమ్ము పెంచిన విధంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రేపల్లె మండలంలో 10,028 పెన్షన్ లను ఇళ్ల వద్ద నగదు రూపేణా పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఉద్యోగికి 50 గృహాలు చొప్పున ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని అప్పగించే విధంగా క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగినది. సాధ్యమైనంత మేర ఒకే రోజు ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, అనివార్య కారణాల వల్ల ఇంకా ఎవరన్నా మిగిలిపోయి ఉంటే రెండో రోజు కూడా ఈ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించ పడుతుందని ఎంపీడీవో తెలిపారు.